# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు




ఒకే ఛార్జ్‌పై 320 కి.మీ. రేంజ్.. ఓలా నుంచి కొత్త మోడల్ స్కూటర్ విడుదల!



ప్రచురణ : జగిత్యాల సంపుటి : 05 సంచిక : 255 పేజిలు : 04 వెల రూ. 2 మంగళవారం 14 - 04 - 2026


# డీలిమిటేషన్‌పై అన్ని రాష్ట్రాల సీఎంలకు లేఖలు రాస్తా

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మహిళా రిజర్వేషన్ల పేరుతో లోక్‌సభ సీట్లు పెంచాలని బీజేపీ చూస్తోందన్న రేవంత్ రెడ్డి
- మహిళా బిల్లుకు ప్రతి ఒక్కరు మద్దతిస్తారని రేవంత్ రెడ్డి స్పష్టం
- జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్ల పెంచేలా బీజేపీ యత్నిస్తోందని ట్వీట్
- లోక్ సభ సీట్ల పెంపుపై అఖిలపక్ష భేటీలో చర్చించాలని సూచన
- మహిళా రిజర్వేషన్ల పేరిట జనాభా ఆధారంగా లోక్ సభ సీట్లు పెంచాలని చూస్తున్నారని ఆరోపణ




**హైదరాబాద్ :** మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన అనేవి దేశ ప్రజలందరికీ సంబంధించిన అంశాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కానీ, బీజేపీ మాత్రం తమ సొంత వ్యవహారం అన్నట్లుగా వ్యవహరిస్తోందని విమర్శించారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్‌ను కలిపి తీసుకురావడం, పాత జనాభా లెక్కల ప్రకారం వెళ్లడం వెనుక కుట్ర దాగి ఉందని ఆరోపించారు. ఎన్డీయే - మిగతా 2 లో

## రేవంత్ రెడ్డి ప్రతిపాదనలు రాజ్యాంగ విరుద్ధం


2 లో

- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్
- ఆదాయం ప్రాతిపదికన సీట్ల విభజన జరగాలన్న రేవంత్ రెడ్డి
- హైదరాబాద్‌కే అన్ని సీట్లు ఇవ్వాలా? అని ప్రశ్నించిన బండి సంజయ్
- రాజ్యాంగ పునాదులను కాంగ్రెస్ బలహీనపరుస్తోందని విమర్శ

## ప్రజానాడి




## ఈ ప్రభుత్వం రైతుల కోసమా.. దళారుల కోసమా?

- కాంగ్రెస్ సర్కార్‌పై హరీశ్ రావు నిప్పులు
- సదాశివపేటలోని శనగల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన హరీశ్ రావు
- రైతులు పంటను మద్దతు ధరకు అమ్ముకోలేకపోతున్నారని ఆవేదన


2 లో..

## భారతదేశం సరికొత్త చరిత్రను లిఖించనుంది

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- 21వ శతాబ్దంలోనే అతిపెద్ద నిర్ణయాల్లో ఒకదానిని భారత్ తీసుకోబోతోందన్న మోదీ
- భారత ప్రజాస్వామ్యాన్ని మహిళలు బలోపేతం చేస్తారన్న మోదీ
- సుదీర్ఘ కాలం తర్వాత ఈ బిల్లు వస్తోందన్న మోదీ



**ఢిల్లీ :** చట్టసభల్లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లు త్వరలో చట్టం కానుందని, తద్వారా భారతదేశం సరికొత్త చరిత్రను లిఖించనుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ 21వ శతాబ్దంలోనే అతిపెద్ద నిర్ణయాల్లో ఒకదానిని భారత్ - మిగతా 2 లో

## అశ్రునయనాల మధ్య ఆశా భోంస్లేకు తుది వీడ్కోలు

- ముంబై శివాజీ పార్క్‌లో ఆశా భోంస్లే అంత్యక్రియలు పూర్తి
- ప్రభుత్వ లాంఛనాలతో తుది వీడ్కోలు పలికిన ప్రముఖులు
- పోలీసుల గౌరవ వందనంతో నివాళి
- 92 ఏళ్ల వయసులో బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో కన్నుమూత
- ఎనిమిది దశాబ్దాల సుదీర్ఘ సంగీత ప్రస్థానం ముగింపు



**ముంబై :** భారతీయ సినీ సంగీత ప్రపంచంలో ఒక శకం ముగిసింది. దిగ్గజ గాయని, స్వర సామ్రాజ్ఞి ఆశా భోంస్లే (92) పంచభూతాల్లో లీనమయ్యారు. ముంబైలోని శివాజీ పార్క్ శ్మశానవాటికలో సోమవారం సాయంత్రం ఆమె అంత్యక్రియలు పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో జరిగాయి. సూర్యాస్తమయ వేళ, అశ్రునయనాల మధ్య ఆమెకు తుది వీడ్కోలు పలికారు. కుటుంబ సభ్యులు, రాజకీయ ప్రముఖులు, అభిమానుల సమక్షంలో వేద మంత్రోచ్ఛారణలతో తుది సంస్కారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు గాలిలో మూడు రౌండ్లు కాల్పులు జరిపి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం పోలీస్ బ్యాండ్ సభ్యులు 'లాస్ట్ పోస్ట్' వాయిస్తూ ఆమెకు సైనిక లాంఛనాలతో నివాళి అర్పించారు. అంతకుముందు ఆమె నివాసం నుంచి శివాజీ పార్క్ వరకు భారీ ఊరేగింపుతో అంతిమయాత్ర సాగింది. ఆశా భోంస్లే ఏప్రిల్ 12న ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. గుండెపోటుతో ఆసుపత్రిలో - మిగతా 2 లో


2 లో

## ఏపీలో పరిశ్రమల ఏర్పాటు మరింత సులభం

- పారిశ్రామిక అనుమతుల సరళీకరణపై కేంద్ర బృందంతో సీఎం చంద్రబాబు సమావేశం
- బ్రిటీష్ కాలం నాటి చట్టాలను తొలగించి, నిబంధనలను సులభతరం చేయాలని ఆదేశం
- మే చివరికల్లా డి-రెగ్యులేషన్ ఫేజ్-2ను పూర్తి చేయాలని అధికారులకు లక్ష్యం

## రాష్ట్రపతి ముర్ముకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి లోకేశ్


2 లో..

- రాష్ట్రపతి ముర్ముకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి లోకేశ్, ఎంపీలు
- ఇటీవల పార్లమెంటు ఉభయ సభల్లో అమరావతి చట్టబద్ధత బిల్లుకు ఆమోదం
- అమరావతి ప్రస్థానంపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను రాష్ట్రపతికి అందజేత
- రైతుల త్యాగాలను, సీఎం చంద్రబాబు నాయకత్వాన్ని రాష్ట్రపతి ప్రశంసించారని లోకేశ్ వెల్లడి

## ఏపీ మంత్రులకు సింగపూర్‌లో ప్రత్యేక శిక్షణ

- సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం
- సుపరిపాలనే లక్ష్యంగా ఏపీ మంత్రులకు సింగపూర్‌లో ప్రత్యేక శిక్షణ
- ఈ నెల 21 నుంచి 27 వరకు జరగనున్న శిక్షణా కార్యక్రమం
- పయ్యావుల, నారాయణ, అచ్చెన్నాయుడు సహా 9 మంది మంత్రుల హాజరు


2 లో

# పారిశ్రామిక విధానంలో ఏపీ దూకుడు

- ఆశ్చర్యపోయిన కేంద్ర ఉక్కు శాఖ కార్యదర్శి
- పరిశ్రమల ఏర్పాటులో నిబంధనల సరళీకరణపై సీఎం చంద్రబాబు సమీక్ష
- 800కు పైగా ఉన్న రూల్స్‌ను 100 లోపునకు తగ్గించాలని అధికారులకు ఆదేశం
- మే నెలాఖరులోగా డీ-రెగ్యులేషన్ ఫేజ్-2 అమలుకు ఆర్డినెన్స్ జారీకి సూచన
- 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానమే తమ లక్ష్యమని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి
- డీ-రెగ్యులేషన్ ఫేజ్-3లో ఏఐ, టెక్నాలజీ వినియోగించాలని కేంద్రానికి సీఎం సూచన



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతికి ఊతమిచ్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పరిశ్రమల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేసేందుకు, అనవసర నిబంధనలను తొలగించేందుకు ఉద్దేశించిన కేంద్ర ప్రభుత్వ డీ-రెగ్యులేషన్ ఫేజ్-2 ప్రతిపాదనలపై సోమవారం ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. కేంద్ర ఉక్కు శాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్ నేతృత్వంలోని ప్రతినిధి బృందంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులతో చంద్రబాబు సమావేశమయ్యారు. - మిగతా 2 లో

ప్రజా మంటలు

మంగళవారం 14 - 04 - 2026

# ప్రజా సమస్యల పరిష్కారానికే

**గ్రీవెన్స్ డే జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**జగిత్యాల ఏప్రిల్ 13 (ప్రజా మంటలు)** :బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశంప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 22 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్,**



**జగిత్యాల ఏప్రిల్ 13(ప్రజా మంటలు)** :నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఆధునిక యుగంలో నేరాల నియంత్రణ, కేసుల ఛేదన, ప్రజా భద్రత పరిరక్షణలో సీసీ కెమెరాల వినియోగం అత్యంత కీలకంగా మారిన నేపథ్యంలో, కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా జగిత్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన 150 సీసీ కెమెరాలను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ , జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ , మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ "ప్రజల రక్షణకు, నేరాలను అరికట్టడానికి సీసీ కెమెరాలు అమూల్యమైన సాధనాలు అన్నారు.జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ "సీసీ కెమెరాలు పోలీసుల మూడో నేత్రం లాంటివి. ఇవి నేరాలు జరగకుండా ముందుగానే హెచ్చరికగా పనిచేస్తాయి. కెమెరాలు ఉన్నాయన్న భయం నేరస్థుల్లో ఉంటుంది" అని తెలిపారు. ప్రజలు తమ ఇళ్లకు, వ్యాపార సంస్థలకు, అపార్ట్‌మెంట్లకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, డీఎస్పీ రఘు చందర్, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు కరుణాకర్, ఎస్.ఐలు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# పోషణ పక్షం పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్




**జగిత్యాల ఏప్రిల్ 13 ( ప్రజా మంటలు):** 8వ రాష్ట్రీయ పోషణ పక్షం కార్యక్రమము తేది : 13.04.2026జగిత్యాల జిల్లాలోని "మహిళ అభివృద్ధి మరియు శిశు సంక్షేమ" శాఖ అధ్వర్యంలో జిల్లాలో పోషణ పక్షం2026 కార్యక్రమాలను ఏప్రిల్ 9 తేది నుండి 23 వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో జిల్లా మహిళా మరియు శిశు అభివృద్ధి అధికారి డి డబ్ల్యు ఓ రాజ్ కుమార్ సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, పోషణ పక్షం షెడ్యూల్ మరియు ప్రధాన అంశాలపై అవగాహన కల్పించారు.జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పోషణ పక్షానికి సంబంధించిన పోస్టర్లను జిల్లా అధికారుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ పోస్టర్లు పోషకాహారం, చిన్నారుల అభివృద్ధి, తల్లిదండ్రుల బాధ్యతలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఉపయోగపడతాయని తెలిపారు.జిల్లాలోని అన్ని శాఖలు పరస్పర సహకారంతో, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పోషణ పక్షం కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి, ప్రజల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు మరియు పిల్లల సమగ్ర అభివృద్ధిపై అవగాహన పెంపొందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఐ సి డి ఎస్ సిబ్బంది పోషణ్ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.


# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**జగిత్యాల ఏప్రిల్ 13 ( ప్రజా మంటలు)** :ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపుకలెక్టర్ ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూపలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 63 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్.లత,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల, ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు



10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా ముగియడం పట్ల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మార్చి నెల 14వ తేదీన ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు జిల్లాలో సజావుగా కొనసాగి, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాశారని తెలిపారు. ఎండలను దృష్టిలో ఉంచుకుని ప్రతి పరీక్షా కేంద్రంలో అత్యవసర వైద్య సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.పరీక్షల నిర్వహణలో ఉపాధ్యాయులు, శాఖాధికారులు, సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పకడ్బందీగా విధులు నిర్వహించినందుకు అభినందించారు.

## అంబారిపేట గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన

**వెల్గటూర్ ఎస్ఐ,ఉదయ్ కుమార్**




**గొల్లపల్లి ఏప్రిల్ 13 ప్రజా మంటలు** :రోడ్డు భద్రత వారవోత్సవాల భాగంగా జగిత్యాల డీఎస్పీ, రఘు చందర్ సూచనలతో, సీఐ రామ్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా మంగళవారం అంబారిపేట గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో ఎస్ఐ, ఉదయ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పిస్తూ తగిన సూచనలు తెలియజేశారు. రోడ్డుపైన ప్రయాణించే వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని సూచిస్తూ, మద్యం సేవించి వాహనం నడుపరాదని, సీట్ బెల్ట్ తప్పకుండ ధరించాలని, అతివేగం నడపడం మరియు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని, ఈ నిర్ణయాన్ని ఉల్లంఘించిన వారిపై తగిన చర్యలు తీసుకుంటాము అని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పట్ల అవగాహన ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. గ్రామస్తులు, అధికారులు అందరూ కలిసి రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు, అదేవిధంగా ఒక రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేశారు ఈ కమిటీలో సర్పంచ్‌తో పాటు వివిధ విభాగాల ఉద్యోగులు, మహిళలు కూడా సభ్యులుగా ఉండేలా ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమం అనంతరం అంబారిపేట గ్రామా శివారులో రోడ్ పక్కచెట్ల పోదల్లను, గ్రామా పంచాయతి సిబ్బందితో కలిసి తొలగించారు ఈ కార్యక్రమంలో అడిషనల్ అసిస్టెంట్ ఇంజనీర్, రెవిన్యూ- ఇన్స్పెక్టర్, సర్పంచ్, ఉప సర్పంచ్, కార్యదర్శి ఆశావర్కర్లు, కారోబార్ పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హైకోర్టు జడ్జిలను కలిసి,
# అదనపు కోర్టులను కోరిన మెట్‌పల్లి బార్ అసోసియేషన్



**మెట్‌పల్లి ఏప్రిల్ 13 (ప్రజా మంటలు):** ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన మెట్‌పల్లి బార్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం హైకోర్టు న్యాయమూర్తులను కలిసి పలు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా న్యాయవ్యవస్థ విస్తరణ, స్థానిక ప్రజలకు న్యాయ సేవలు మరింత అందుబాటులోకి తీసుకురావడం ప్రధాన లక్ష్యంగా తమ అభ్యర్థనలు ఉంచినట్లు తెలిపారు.మొదటగా జగిత్యాల జిల్లా పోర్ట్ పోలియో జడ్జి యార రేణుకను కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు, ఆమెకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం మెట్‌పల్లి కోర్టు కాంప్లెక్స్‌లో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుతో పాటు అదనపు జిల్లా కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రాలు అందజేశారు. ప్రస్తుతం కేసుల సంఖ్య పెరుగుతుండటంతో న్యాయ ప్రక్రియలో ఆలస్యాలు జరుగుతున్నాయని, కొత్త కోర్టుల ఏర్పాటు ద్వారా ప్రజలకు వేగవంతమైన న్యాయం అందుతుందని వారు వివరించారు.తదుపరి హైకోర్టు న్యాయమూర్తులు జువ్వాడి శ్రీదేవి, పుల్లా కార్తీక్, ఈ.వి. వేణుగోపాల్‌లను కలిసి మెట్‌పల్లి ప్రాంతంలో న్యాయ సదుపాయాల విస్తరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రిజిస్ట్రార్ జనరల్ జి. గోవర్ధన్ రెడ్డి, అదనపు అడ్వకేట్ జనరల్ టీ. రజనీకాంత్ రెడ్డిలను కూడా కలసి తమ వినతులను వివరించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, మెట్‌పల్లి పరిధిలో కేసుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని, ప్రస్తుత కోర్టుల సామర్థ్యం సరిపోకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదనపు కోర్టులు ఏర్పాటు చేస్తే న్యాయ సేవలు మరింత వేగవంతంగా అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, ఉపాధ్యక్షురాలు యం. సుమలత, జాయింట్ సెక్రటరీ యం. నర్సయ్య, హైకోర్టు న్యాయవాదులు కమటాల వేణు మాధవ్, అల్లూరి దివాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి ప్రాణాన్ని రక్షించుకోండి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సిపి సన్ ప్రీత్ సింగ్ పిలుపు**





**ఎల్కతుర్తి ఏప్రిల్ 13 ప్రజా మంటలు** :హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వరంగల్ పోలీస్ కమిషనర్ సిపి సన్ ప్రీత్ సింగ్ హాజరయ్యారు. గ్రామ ప్రజలు కోలాట బృందంతో ఘన స్వాగత కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సూకినే సంతాజి గ్రామ సర్పంచ్ రజిత స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిపి సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, తీవ్రమైన ఎండలో కూడా ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అర్రైవ్ అలైవ్ క్షేమంగా వెళ్లి తిరిగి రండి కార్యక్రమం ప్రధాన ఉద్దేశం ప్రజలు హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణించడం అని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ట్రిబుల్ రైడింగ్ చేయకపోవడం మద్యం సేవించి వాహనాలు గడపకపోవడం అత్యంత అవసరమని సూచించారు. గ్రామంలో 200 వాహనాలు ఉండగా 150 మందికి హెల్మెంట్ ఉండడం శుభపరిణామమనీ మిగతావారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. త్వరలో మళ్లీ గ్రామాన్ని సందర్శిస్తానని తెలిపారు. మరో అతిథి డీసీపీ దారా కవిత మాట్లాడుతూ, హెల్మెట్ వినియోగం ట్రాఫిక్ రూల్స్ డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి అంశాలపై ప్రజలు కచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. గ్రామపంచాయతీ స్థాయిలో హెల్మెట్ లేకుండా ప్రయాణించరాదని తీర్మానం చేయడం అభినందనీయం అన్నారు. ఒక ప్రాణ నష్టం కుటుంబాన్ని ఎంతగా దెబ్బతీస్తుందో గుర్తుంచుకొని ప్రతి ఒక్కరూ సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. మరో అతిథి కాజీపేట ఏసీపి పింగిలి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ప్రయాణం సురక్షితంగా పూర్తి కావాలని ఇతరులకు హాని కలగకుండా ఉండాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమం ప్రజల ప్రాణభద్రత కోసం ఎంతో ముఖ్యమని చెప్పారు. గ్రామంలో తీసుకున్న నిర్ణయం ఆదర్శంగా ఉండి హెల్మెట్ లేని వారిని గ్రామంలోకి అనుమతించకూడదన్న తీర్మానం ప్రశంసనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ అక్కినపల్లి ప్రవీణ్ కుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 199వ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**ఎల్కతుర్తి ఏప్రిల్ 11 ప్రజా మంటలు** :మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రాంగణంలో బహుజన మహనీయుల జయంతి వర్ధంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ పంబాల సుమన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉత్సవాల కమిటీ చైర్మన్ అంబాల సుమన్ మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక సమానత్వం విద్య ప్రాధాన్యం మహిళా సాధికారత కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. పూలే చూపించిన మార్గంలో నడుస్తూ సమాజంలో సమానత్వం న్యాయం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బొంకూరి కార్తీక్, మేకల కిషన్, ముఖ్య సలహాదారు ఆరెపల్లి చంద్రమౌళి, మాజీ చైర్మన్ పాక రమేష్, ఎర్ర ప్రకాష్, ధర్మసమాజ్ పార్టీ మండల కన్వీనర్ బొంకూరి రాజు, అంబాల నాగేష్, అంబాల మల్లేష్, మారుపాక ప్రశాంత్, మాటూరి సందీప్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అరైవ్ అలైవ్ కార్యక్రమం లో బాగంగా రోడ్డు భద్రతపై గ్రామ సభల నిర్వహణ

**ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నియంత్రించడం,**

**ప్రజల్లో ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యతాభావం పెంపొందించడం లక్ష్యంగా ఆరైవ్ అలైవ్**




**జగిత్యాల ఏప్రిల్ 13 (ప్రజా మంటలు) :** కార్యక్రమాన్ని ఏప్రిల్ 13 నుండి 18 వరకు జిల్లావ్యాప్తంగా విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఆదేశాల మేరకు మొదటి రోజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో రోడ్డు భద్రతపై గ్రామ సభలు నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభలకు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రభుత్వ అధికారులు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.గ్రామ సభల సందర్భంగా గ్రామాల్లో దెబ్బతిన్న రోడ్లు, వంతెనలు, కల్వర్టులు, అలాగే రహదారులపై ప్రమాదకరంగా ఉన్న చెట్లను గుర్తించారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని రోడ్ల పక్కన ఉన్న పొదలను తొలగించడం, ప్రమాదకర గుంతలను పూడ్చడం వంటి తక్షణ మరమ్మతు పనులు చేపట్టడం జరిగింది.అదేవిధంగా గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసి స్థానిక నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు, యువత సభ్యులుగా ఈ కమిటీల్లో భాగమయ్యారు. గ్రామాల్లో రోడ్డు భద్రతపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించేందుకు ఈ కమిటీలు కీలకంగా పనిచేయనున్నాయి.గ్రామ సభలో పాల్గొన్న ప్రజలందరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలనే సంకల్పంతో ప్రమాణ చేశారు. హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే అంశాలపై అవగాహన కల్పించారు.రోడ్డు ప్రమాదాలకు గురయ్యే ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, వాటి వివరాలను జిల్లా రోడ్డు భద్రత కమిటీకి పంపించి తక్షణ చర్యలు తీసుకునేలా అధికారులు చర్యలు చేపట్టారు.

## గ్రామాలలో రోడ్ల మార్పిడిపై
# మంత్రి సీతక్కకు జగిత్యాల ఎమ్మెల్యే వినతి పత్రం



**జగిత్యాల ఏప్రిల్ 13 ( ప్రజా మంటలు)** :నియోజకవర్గంలో ని పలు గ్రామాలలో ఉన్న పంచాయతీ రాజ్ రహదారులను బి టి రోడ్ లు గా మార్చాలని, మరి కొన్ని ముఖ్యమైన రోడ్ లను హామ్ రోడ్ లలో చేర్చాలని కోరుతూ ఈరోజు హైదరాబాద్ లోని సెక్రటేరియట్ లోని పంచాయతీ రాజ్ శాఖా మాత్యులు సీతక్క ని కలిసి వినతి పత్రం అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మంత్రి వెంటనే సానుకూలంగా స్పందించారన్నారు.

# ఎంబిబిఎస్ సాధించిన విద్యార్థిని సేవికకు ఆర్థిక సాయం



**జగిత్యాల, ఏప్రిల్ 13 (ప్రజా మంటలు):** ఎంబిబిఎస్‌లో ప్రవేశం పొందిన పేద విద్యార్థిని సేవికకు జగిత్యాల పట్టణానికి చెందిన ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు గ్రహీత సూర్య శివశంకర్ రూ.15,000 ఆర్థిక సాయం అందించారు.వరంగల్ జిల్లా నర్సంపేట మండలం మంగళవారిపేట సమీపంలోని బాలు తండాకు చెందిన అనితదేవేందర్ దంపతుల కుమార్తె సేవిక ఇటీవల ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం చదువుకోడానికి కలకత్తా నగరంలోని ప్రభుత్వ ఈఎస్ఐ మెడికల్ కళాశాలలో సీటు సాధించింది. అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితులు దయనీయంగా ఉండడంతో ఆమె చదువుకు అవసరమైన ఖర్చులు భరించడం కష్టంగా మారింది.సేవిక తండ్రి దేవేందర్ అనారోగ్యంతో నాలుగు నెలల క్రితం మరణించగా, తల్లి అనిత కూలి పనులు చేస్తూ, మిషన్ కుట్టుతూ కుటుంబాన్ని పోషిస్తోంది. సేవిక చెల్లెలు బీటెక్ చదువుతుండగా, తమ్ముడు ఎస్సెస్సీ చదువుతున్నాడు. పుస్తకాలు, మెస్, వసతి గృహం, ల్యాబ్, పరీక్ష ఫీజులు, ప్రయాణ ఖర్చులు వంటి అవసరాలకు డబ్బుల కొరత తీవ్రంగా ఉంది.ఈ విషయం తెలుసుకున్న సూర్య శివశంకర్ నర్సంపేటకు వెళ్లి, తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సేవికకు రూ.15,000 ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా సేవికను అభినందిస్తూ, భవిష్యత్తులో డాక్టర్‌గా ఎదిగి నిరుపేదలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.స్థానికులు సూర్య శివశంకర్ చేసిన సహాయాన్ని అభినందిస్తూ, ఇతరులు కూడా ముందుకు వచ్చి సేవిక వంటి పేద విద్యార్థులను ఆదుకోవాలని కోరుతున్నారు.

# (హెచ్ పి వి) వ్యాక్సినేషన్ పై అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**



**జగిత్యాల ఏప్రిల్ 13 ( ప్రజా మంటలు)** :2011-12 సంవత్సరం 14 ఏళ్ళు నిండిన బాలికలకు వ్యాక్సిన్ అందించాలిసోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పి వి) వ్యాక్సినేషన్ పై జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ సమావేశానికి వివిధ లైన్ డిపార్ట్మెంట్స్‌కు చెందిన అధికారులు హాజరయ్యారు.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ బాలికల ఆరోగ్య పరిరక్షణలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. 2011-12 సంవత్సరంలో జన్మించిన 14 సంవత్సరాలు పూర్తి చేసి 15 సంవత్సరాలు చేరని బాలికలు తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు.ప్రస్తుతం టెన్త్ క్లాస్ పరీక్షలు ముగిసిన నేపథ్యంలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సూచించారు. సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు.జిల్లాలో వ్యాక్సినేషన్ శాతం పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి బాలికకు వ్యాక్సిన్ అందేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. జిల్లా వైద్యాధికారి డా. సుజాత మాట్లాడుతూవ్యాక్సినేషన్ ప్రగతిని వివరిస్తూ జిల్లా ప్రజలు, ముఖ్యంగా తల్లిదండ్రులు తమ కుమార్తెలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని వైద్య మరియు ఆరోగ్య శాఖ తరుపున విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఉపవైద్యాధికారి జైపాల్ రెడ్డి, ఆర్ ఎం ఓ లు ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజ్ కుమార్, డి పి ఆర్ ఓ పి. నరేష్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై ఇబ్రహీంపట్నంలో అవగాహన కార్యక్రమం




**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 13 (ప్రజా మంటలు దగ్గుల అశోక్ )** :జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా పోలీసులు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ జి. నవీన్ కుమార్ మాట్లాడుతూ డ్రైవర్ల నిర్లక్ష్యం వల్లే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. అనంతరం పోలీసులు యువతతో ట్రాఫిక్ నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రసాద్, ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్, ఏపిఎం అల్లేశంకర్, విడీసీ సభ్యులు, గ్రామ యువత, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ గారు ఇతను ప్రభుత్వ ఉద్యోగా సర్పంచ్ హ

**కలెక్టర్ స్పందన కోరుతున్న గ్రామస్తులు**





ఎల్కతుర్తి ఏప్రిల్ 13 ప్రజా మంటలు :హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం చింతలపల్లె గ్రామంలో మహిళా సర్పంచ్ బొంకూరి రజిత విధుల్లో ఆమె భర్త ప్రభుత్వ ఉద్యోగి బొంకూరి రవీందర్ జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామస్తుల కథనం ప్రకారం బొంకూరి రవీందర్ తరచూ సెలవులు తీసుకొని కొన్ని సందర్భాల్లో ఎటువంటి అనుమతి లేకుండానే గ్రామపంచాయతీ కార్యక్రమాల్లో పాల్గొంటూ సర్పంచ్ స్థానంలో వ్యవహరిస్తున్నారని పేర్కొంటున్నారు. ఆదివారాలు వంటి సెలవు రోజులలో కూడా గ్రామపంచాయతీకి సంబంధించిన విషయాల్లో నేరుగా జోక్యం చేసుకొని ప్రైవేట్ పంచాయతీలు నిర్వహిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ చర్యల వల్ల గ్రామంలో అతని ప్రభావం పెరిగి అనేక అనుచిత పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ తక్షణమే ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి నిజా నిజాలు బయటపెట్టి ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించినట్లయితే సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే సస్పెన్షన్ వంటి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. గ్రామపంచాయతీ పరిపాలనలో పారదర్శకత నిష్పాక్షికత కాపాడేందుకు కలెక్టర్ వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుంటారని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# వార్డ్ సభ్యుల శిక్షణా తరగతులపై ఆర్టీఐ దరఖాస్తు

**21 అంశాలకు సమాచారం ఇవ్వాలని కోరిన చుక్క గంగారెడ్డి**

**ఇరకాటంలో పంచాయతీ రాజ్ శాఖ, పోలీస్ శాఖ, వ్యవసాయ శాఖ**



**బుగ్గారం / జగిత్యాల జిల్లా:** అత్యంత వివాదా స్పదంగా మారిన జగిత్యాల జిల్లా బుగ్గారం మండల వార్డ్ సభ్యుల శిక్షణా తరగతులపై సమాచారం ఇవ్వాలని సోమవారం బుగ్గారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని ప్రజా సమాచార అధికారికి ప్రముఖ సీనియర్ ఆర్టీఐ కార్యకర్త, సామాజిక కార్యకర్త చుక్క గంగారెడ్డి దరఖాస్తు చేశారు. ఆ దరఖాస్తులో 21 అంశాలకు సంబంధించిన సమాచారం కావాలని ఆయన కోరారు. ఇందులో పంచాయతీ రాజ్ శాఖ, పోలీస్ శాఖ, వ్యవసాయ శాఖలకు సంబంధించిన సమాచారం కూడా ఉండడం శోషనీయం. ఆ మూడు శాఖలు ఈ ఆర్టీఐ దరఖాస్తుతో ఇరకాటంలో పడ్డట్లేనా...? అని ప్రజలు ముచ్చటిస్తున్నారు.ఇక అట్టి దరఖాస్తులోని 21 అంశాలకు సంబంధించిన పూర్తి సమాచారం గడువులోపు సంబంధిత అధికారులు జారీ చేస్తారో.... లేక కాలక్షేపం చేసి మా దగ్గర సమాచారమే లేదని చేతులు ఎత్తేస్తారో.... కాస్త వేచి చూడాల్సిందే....

# విదేశాల్లో ఖాతాదారుడు - రూ.6.5 కోట్లు కొట్టేసిన బ్యాంక్ మేనేజర్

### ఎట్టకేలకు అరెస్ట్

### బ్యాంకు మేనేజర్ వెంకటరమణను అరెస్ట్ చేసిన పోలీసులు

### కస్టమర్ ఖాతా నుంచి రూ.ఆరున్నర కోట్లు స్వాహా చేసిన నిందితులు

### బాధితుడు ఆస్ట్రేలియాలో ఉండటంతో కుట్రకు తెరలేపిన అక్రమార్కులు




నమ్మకానికి నిలువుటద్దంగా ఉండాల్సిన బ్యాంకింగ్ వ్యవస్థలో భారీ లొసుగులు బయటపడ్డాయి. హైదరాబాద్ బేగంపేటలోని యాక్సిస్ బ్యాంక్ ఉన్నతాధికారులే ముఠాగా ఏర్పడి, ఓ ఎన్నారై ఖాతాదారుడి సొమ్ము కాజేశారు. బాధితుడు విదేశాల్లో ఉండటాన్ని ఆసరాగా చేసుకుని, ఫోర్జరీ సంతకాలతో దాదాపు రూ.ఆరున్నర కోట్లు స్వాహా చేశారు. ఈ వ్యవహారంపై యాక్సిస్ బ్యాంక్ మేనేజర్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

**యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ అరెస్ట్ :** ఆస్ట్రేలియాలో నివసిస్తున్న పరితోశ్ ఉపాధ్యాయకు హైదరాబాద్ బేగంపేటలోని యాక్సిస్ బ్యాంక్‌లో 2017 నుంచి ప్రీమియం బ్యాంకు ఖాతా ఉంది. తన ప్రమేయం లేకుండా రూ.ఆరున్నర కోట్లు కాజేసినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు 2024లో కేసు నమోదు చేశారు. అయితే అప్పటి నుంచి బ్యాంకు అధికారులు తమ పలుకుబడితో అరెస్ట్ కాకుండా ప్రయత్నించారు. తాజాగా యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ వెంకటరమణను అరెస్ట్ చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు. కస్టమర్ నేరుగా బ్రాంచ్‌కు వస్తే తప్ప ఇవ్వకూడని 42 లూజ్ లీఫ్ చెక్కులను అధికారులు తమకు తామే ఇచ్చుకున్నారు. ఆస్ట్రేలియాలో ఉన్న సమయంలో తన సంతకాలను ఫోర్జరీ చేసి, చెక్కుల ద్వారా నగదు విత్‌డ్రా చేశారని ఖాతాదారు పరితోశ్ ఫిర్యాదు చేశారు. ఇతర ఖాతాలతో పాటు తన తల్లిదండ్రుల అకౌంట్లలోకి తనకు తెలియకుండానే నగదును మళ్లించి అక్రమంగా విత్‌డ్రా చేసుకున్నారని పేర్కొన్నారు.

**యాక్సిస్ లేకుండానే రూ.6.5 కోట్లు లూటీ :** తన ఖాతాలో బ్యాలెన్స్ అసాధారణంగా తగ్గిపోవడాన్ని గమనించిన పరితోశ్, రెండేళ్లుగా న్యాయం కోసం పోరాడుతున్నారు. బ్యాంకు ఉన్నతాధికారుల నుంచి సీఈవో అమితాబ్ చౌదరి వరకు ఈ-మెయిళ్లు పంపినా స్పందించలేదు. విచారణ పేరుతో కాలయాపన చేసిన బ్యాంకు సిబ్బంది, బాధితుడి అనుమతి లేకుండానే ఆయన ఖాతాను క్లోజ్ చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేశారు. దీనిపై బాధితుడి ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు భారతీయ న్యాయ సంహిత ప్రకారం నిందితులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ వెంకటరమణ జైలులో ఉన్నారు. ఆయనను కస్టడీకి తీసుకుంటే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని పోలీసులు భావిస్తున్నారు. బ్యాంక్ అంతర్గత సెక్యూరిటీని ఛేదించి, ఇంతటి భారీ దోపిడీ ఎలా సాధ్యమైంది? ఈ వ్యవస్థీకృత నేరంలో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉంది? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**మోసం జరిగితే ఇలా చేయండి :**

మన కార్డుకు సంబంధించి ఒకవేళ ఏదైనా మోసానికి గురైతే వెంటనే కార్డును బ్లాక్ చేయించాలి.

1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి. లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్‌సీఆర్‌పీ) వెబ్‌సైట్‌లో ఫిర్యాదును నమోదు చేయాలి.

ఆర్‌బీఐలోని కంప్లైంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌కు నివేదించాలి.

మోసపూరిత లావాదేవీకి సంబంధించిన కాల్ రికార్డింగ్స్, ఈ-మెయిల్ లాంటివి కీలకాధారాలవుతాయి. పోలీసులకిచ్చే ఫిర్యాదులో వీటిని జత చేయాలి.

ఇలా చేస్తే ఆన్‌లైన్ మోసాల గురించి తెలుసుకొని నిఘా ఉంచేందుకు, నియంత్రించేందుకు దోహదపడుతుంది.

# అద్దం లేకపోతే ఏంటి హెల్మెట్ ఉందిగా!

### ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం

### ముందు అద్దం పగిలిన బస్సులో ప్రయాణానికి ఏర్పాట్లు

### ప్రమాదానికి గురైన బస్సును చూసి ప్రయాణికుల ఆగ్రహం

### డ్రైవర్‌ను ప్రశ్నించగా హెల్మెట్ పెట్టుకుని నడుపుతానని సమాధానం



మార్కాపురంలో మరోసారి, ప్రైవేట్ ట్రావెల్ బస్సు యజమానుల నిర్లక్ష్యం ప్రయాణికుల ప్రాణాలను ప్రమాదంలో పడేసే పరిస్థితులకు దారి తీసింది. 'శ్రీ లక్ష్మీనరసింహ ట్రావెల్స్'కు చెందిన ఒక స్లీపర్ బస్సు మార్కాపురం నుంచి బెంగళూరుకు బయలుదేరాల్సి ఉండగా, 38 మంది ప్రయాణికులు బోర్డింగ్ పాయింట్ వద్ద దాని కోసం వేచి ఉన్నారు. అయితే, వచ్చిన బస్సును చూసి ప్రయాణికులు నివ్వెరపోయారు. బస్సు ముందు విండ్‌షీల్డ్ పూర్తిగా పగిలిపోయినప్పటికీ, దాన్ని ప్రయాణానికి సిద్ధం చేసినట్లు కనిపించింది. ఇంజిన్ ప్రాంతంలోని కొంత భాగం కూడా దెబ్బతిన్నట్లు స్పష్టంగా కనిపించింది.బస్సు పరిస్థితిని గమనించిన ప్రయాణికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వారు డ్రైవర్‌ను ప్రశ్నించగా, అతను ఒక విచిత్రమైన సమాధానం చెప్పాడు. తాను హెల్మెట్ ధరించి ప్రయాణికులను గమ్యస్థానానికి చేరవేస్తానని చెప్పాడు. ఈ సమాధానం ప్రయాణికులలో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. బస్సు యజమానులు మనుషుల ప్రాణాలను ఏమాత్రం లెక్క చేయకుండా, నిర్లక్ష్యంతో వ్యవహరిస్తారనే అభిప్రాయాన్ని కలగజేస్తుంది. ఇటువంటి సంఘటనలు ఎదురైనప్పుడు వాటిని మరింత బలపరుస్తాయి.మేము మార్కాపురం నుంచి బెంగళూరుకు బస్సును బుక్ చేసుకున్నాం. కానీ ఆ బస్సు ఫ్రంట్ గ్లాస్ పగిలిపోయింది. ఈ విషయంపై ఓనర్‌కు సమాచారం అందించే ప్రయత్నం చేశాం. కానీ అతని నుంచి ఎటువంటి స్పందన రాలేదు. ఈ విషయంపై డ్రైవర్‌ను ఆరా తీస్తే, హెల్మెట్ పెట్టుకొని బస్సు నడుపుతానని చెప్పారు.సమాధానం ఇవ్వని బస్సు యజమాని : బస్సు కండిషన్, డ్రైవర్ ఇచ్చిన సమాధానం విన్న ప్రయాణికులు వెంటనే బస్సు యజమానిని సంప్రదించారు. కానీ అతని నుంచి ఎటువంటి సమాధానం రాకపోవడంతో, ఆందోళనకు గురైయ్యారు. దీంతో చేసేదేమీలేక పోలీసులను ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, బస్సును స్వాధీనం చేసుకుని, రవాణా శాఖ అధికారులకు తెలియజేశారు. బస్సు ప్రయాణానికి అనువుగా లేదని, దానివల్ల తీవ్రమైన ప్రమాదం జరిగే అవకాశం ఉందని, అందుకే దానిని స్వాధీనం చేసుకున్నామని సీఐ సుబ్బారావు తెలిపారు. ఆయన ఈ ఘటనపై కేసు కూడా నమోదు చేశారు.

**ప్రయాణికుల భద్రతపై అశ్రద్ధ :** మార్కాపురంలో ఘోరమైన బస్సు ప్రమాదం జరిగిన కొన్ని రోజులకే ఈ ఘటన చోటు చేసుకుంది. ఆ ఘటనలో 14 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ ఘటన ఇంకా ప్రజల మదిలో నిలిచే ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో, ప్రైవేట్ బస్సు యజమానులు తమ బాధ్యతలను పక్కనపెట్టి, ప్రయాణికుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. ఈ ఘటన తర్వాత, అత్యవసర పనులు ఉన్న ఏడుగురు ప్రయాణికులకు ప్రత్యామ్నాయ వాహనాన్ని ఏర్పాటు చేశారు. అయితే, మిగిలిన ప్రయాణికులు అక్కడికక్కడే చిక్కుకుపోయారు. తమ కోసం మరో బస్సు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరినప్పటికీ, యజమానులు పట్టించుకోలేదు. ఈ ఘటన ప్రైవేట్ బస్సు ఆపరేటర్ల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా ఎత్తిచూపుతుంది. ప్రయాణికుల భద్రత విషయంలో మరింత అప్రమత్తత అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ప్రతి ఒక్క విద్యార్థికి ఆరోగ్య పరీక్షలు

### అల్లూరి జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్

### గిరిజన విద్యార్థులకు ఆరోగ్య రక్ష

### మంగళగిరి ఎయిమ్స్ వైద్య బృందంతో పరీక్షలకు సన్నాహాలు

### పిల్లల్లో తరచూ సంభవిస్తున్న మరణాలపై విశ్లేషణ నివేదిక

### త్వరలో పైలట్ ప్రాజెక్టు



గిరిజన ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలలో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సంస్థలలో చేరిన ప్రతి ఒక్క విద్యార్థికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ దిశగా మంగళగిరిలోని ఎయిమ్స్ (ఊ××మీా) వైద్య బృందం సహకారంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తుంది. ఈ ప్రయత్నంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడానికి ఒక పైలట్ ప్రాజెక్టును ప్రారంభించనున్నారు.

**గురుకుల విద్యార్థులలో ఆరోగ్య సమస్యలు :** గురుకుల వ్యవస్థకు అనుబంధంగా ఉన్న పాఠశాలల్లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు చేరారు. అయితే ఈ విద్యార్థులలో చాలామంది ఇక్కడ విద్యను అభ్యసించడానికి వివిధ ప్రాంతాల నుంచి ప్రయాణిస్తారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల నుంచి వచ్చిన పిల్లలకు తరచుగా మూత్రపిండాలు, గుండె, మెదడు, రక్తం, శ్వాసకోశ సంబంధిత అనారోగ్యాలతో బాధపడుతున్నారు. అంతేకాకుండా, సకాలంలో తగిన వైద్య సంరక్షణ లేకపోవడం వల్ల కొంతమంది విద్యార్థులు ప్రాణాలు కూడా కోల్పోయారు. ఈ వ్యాధులతో బాధపడుతున్న పిల్లలలో అంతవరకు ఆరోగ్యంగా కనిపించిన వారిలో కూడా ముఖం లేదా కాళ్ల వాపు, అధిక జ్వరం, ఇతర సమస్యల వంటి లక్షణాలు కనిపించిన తర్వాత, మరణాలు అకస్మాత్తుగా సంభవిస్తున్నాయి.

**సకాలంలో గుర్తించని సమస్యలు :** ఈ సంఘటనల వెనుక ఉన్న కారణాలను విశ్లేషించిన వైద్య నిపుణులు ఒక కీలకమైన అంశాన్ని గుర్తించారు. పిల్లలలో ఉన్న ఈ ఆరోగ్య సమస్యలను సకాలంలో గుర్తించడంలో వైఫల్యం చెందారు. ఈ ఆరోగ్య సమస్యలు ఒకదాని తర్వాత ఒకటిగా క్రమంగా బయటపడటం వల్ల, అవసరమైన వైద్య చికిత్స అందించడంలో జాప్యం జరిగి మరణాలు సంభవిస్తున్నాయని వెల్లడైంది. అంతేకాకుండా, ఇలాంటి అకాల మరణాల కేసులలో, పోస్ట్‌మార్టం పరీక్షలు నిర్వహించగా, మరణాలకు దారితీసిన నిర్దిష్ట ఆరోగ్య సమస్యలు వెల్లడయ్యాయి.

**సంక్షేమ శాఖ నుంచి అనుమతులు :** ఈ తీవ్రమైన సమస్యలకు పరిష్కారం చూపేందుకు, కూటమి ప్రభుత్వం ఈ విషయంపై దృష్టి సారించింది. దాంతో గిరిజన ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలలో చేరిన విద్యార్థులందరికీ సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ విషయంలో గిరిజన సంక్షేమ శాఖ ఎయిమ్స్ (ఊ××మీా) నుంచి అనుమతి పొందింది. ఫలితంగా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడానికి ఎయిమ్స్ అంగీకరించింది. అంతేకాకుండా, గిరిజన విద్యార్థుల ఆరోగ్య స్థితికి సంబంధించి ప్రస్తుతం ప్రాథమిక సమాచారం పూర్తిగా కోరింది. వారు తరచుగా పోషకాహార లోపం, రక్తహీనత, అంటువ్యాధులతో బాధపడుతున్నారు. వారిని ప్రభావితం చేసే జన్యుపరమైన రుగ్మతలకు సంబంధించి కచ్చితమైన సమాచారం కూడా అంతగా లేదు. దీర్ఘకాలిక వ్యాధుల స్క్రీనింగ్ ప్రక్రియలో చాలా లోపాలు ఉన్నాయి.

**సమగ్ర ఆరోగ్య వివరాలతో డేటాబేస్ :** ఈ పిల్లలను ప్రభావితం చేసే ఆరోగ్య సమస్యలపై ఒక అధ్యయనం నిర్వహించాలని ప్రభుత్వం ఎయిమ్స్‌ను కోరింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఒక పైలట్ ప్రాజెక్ట్‌గా చేపట్టనున్నారు. ఈ అధ్యయనం పూర్తి కావడానికి రెండు సంవత్సరాలు పడుతుందని సూచిస్తూ ఎయిమ్స్ బృందం ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పించింది. ఇందులో భాగంగా, ఎయిమ్స్ బృందం ప్రతి విద్యార్థికి ఒక ఆరోగ్య ప్రొఫైల్‌ను క్రియేట్ చేస్తుంది.వారు రక్త సంబంధిత రుగ్మతలు, గుండె సంబంధిత పరిస్థితులు, జీవక్రియ సంబంధిత వ్యాధుల కోసం స్క్రీనింగ్‌లు నిర్వహిస్తారు, అదే సమయంలో ప్రస్తుత రెఫరల్ వ్యవస్థలోని లోపాలను కూడా గుర్తిస్తారు. అంతేకాకుండా, వారు ఈ ఆరోగ్య సమస్యలతో సంబంధం ఉన్న ప్రమాద కారకాలను విశ్లేషిస్తారు . విద్యార్థులలో జన్యుపరమైన రుగ్మతల వ్యాప్తిని అంచనా వేస్తారు. వారి పోషకాహార స్థితిని విశ్లేషించడం ద్వారా, వారు ప్రతి విద్యార్థికి సంబంధించిన వివరణాత్మక ఆరోగ్య సమాచారంతో సమగ్ర డేటాబేస్‌ను రూపొందిస్తారు. దీనిని సాధించడానికి, కంప్లీట్ బ్లడ్ కౌంట్ (జదీజ) నుంచి ఎలక్ట్రోకార్డియోగ్రామ్ (జుజ+) వరకు 11 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారు.

# కడప జిల్లా అత్యధికంగా 43.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

### రాష్ట్రంలో ఠారెత్తిస్తున్న ఎండలు, వడగాడ్పులు

### కడప జిల్లా పొట్టిపాడులో అత్యధికంగా 43.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

### కోస్తా, రాయలసీమ జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం



వేసవి కాలం మొదలు కావడంతో రాష్ట్రంలో రోజురోజుకీ ఎండలు, వడగాడ్పులు ఠారెత్తిస్తున్నాయి. ఉదయం 10 గంటలు దాటిందంటే ప్రజల ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు భయపడుతున్నారు. కాగా ఈ రోజు కడప జిల్లాలోని పొట్టిపాడులో అత్యధికంగా 43.8 డిగ్రీలు, తిరుపతి జిల్లా వరదయ్యపాలెంలో 43.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రేపు రాష్ట్ర 51 మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు హెచ్చరించారు. మరో 49 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపారు. ఎండ తీవ్రత, వడగాల్పులు, ఉక్కపోత పట్ల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఉత్తరాంధ్రలో వడగాల్పులు, కోస్తా, రాయలసీమ జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో 9, విజయనగరం 18, పార్వతీపురం మన్యం 15, అల్లూరి 1, పోలవరం 3, అనకాపల్లి 3, ఏలూరు జిల్లాల్లోని 2 మండలాల్లో తీవ్రవడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో 2 మండలాలు, విజయనగరం 5, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 4, పోలవరం 9, అనకాపల్లి 5, కాకినాడ 5, తూర్పుగోదావరి 9, ఏలూరు 4, ఎన్టీఆర్ జిల్లాలో 3, పల్నాడు 2, నంద్యాల జిల్లాల్లో 1 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపనున్నట్లు తెలిపారు.వడగాడ్పుల తరుణంలో ఎండలో బయటకు వెళ్లేప్పుడు తలకి టోపి పెట్టుకోవాలని, తెలుపురంగు కాటన్ వస్త్రాలను ధరించాలని అధికారులు సూచించారు. కళ్ల రక్షణ కోసం సన్ గ్లాసెస్ ఉపయోగించాలని, చెవుల్లోకి వేడిగాలి వెళ్లకుండా జాగ్రత్త పడాలని, గుండె సంబంధిత వ్యాధులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగరాదని సూచించారు. నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. కాగా గడిచిన రోజు(శనివారం) 200 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కడప జిల్లాలోని పొట్టిపాడులో అత్యధికంగా 44.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

**నగర వాసులు ఉక్కిరిబిక్కిరి:** పగటిపూట ప్రయాణించేవారు టోపీలు, మాస్కులు, మహిళలైతే ముఖానికి వస్త్రాలు రక్షణగా ధరిస్తున్నారు. ఇక విద్యార్థులు, ఉద్యోగులు, కూలీలు ఎండలోనే ప్రయాణిస్తున్నారు. కొందరు వేసవి నుంచి ఉపశమనం కోసం చలివేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. కొందరు కొబ్బరి బోండాలు, శీతల పానీయాల బళ్ల వద్దకు చేరుతున్నారు. భూతాపంతో ఎండలు ఎక్కువగా ఉండే విజయవాడ వంటి ప్రాంతంలో అధిక ఉష్ణోగ్రతలు నగర వాసుల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.వడదెబ్బ వల్ల నమోదైన కేసులు: ఎండలు, వడగాడ్పుల వల్ల వడదెబ్బలు తగిలే ప్రమాదం లేకపోలేదు. రాష్ట్రంలో 2023లో 833, 2024లో 4,444, 2025లో 5,154 చొప్పున వడదెబ్బ కేసులు నమోదయ్యాయి. 2025లో అత్యధికంగా ఏలూరు జిల్లాలో 1,284, కృష్ణా జిల్లాలో 1,214, విశాఖలో 1,089, కడపలో 325, పల్నాడు జిల్లాలో 268 చొప్పున వడదెబ్బ కేసుల నమోదయ్యాయి.

# ఎల్బీనగర్ - హయత్‌నగర్ మధ్య డబుల్ డెక్కర్

### 5.5 కిలోమీటర్ల మేర నిర్మాణం

### ఎల్బీనగర్- హయత్‌నగర్ మార్గంలో డబుల్ డెక్కర్ నిర్మించేందుకు ప్రభుత్వం యోచన

### 5.5 కిలోమీటర్ల డబుల్ డెక్కర్‌కు అనుమతి ఇవ్వాలని కేంద్రాన్ని కోరిన ఆర్‌అండ్‌బీ శాఖ

### మెట్రో డీపీఆర్‌లో మార్పులు చేసే అవకాశం



ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ మార్గంలో 7.1 కిలోమీటర్ల మెట్రో రైలు మార్గానికి అనుమతి ఇవ్వాలని హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ (హెచ్‌ఎంఆర్‌ఎల్) కేంద్ర ప్రభుత్వానికి డీపీఆర్ (డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్) ఏడాదిన్నర క్రితం పంపింది. ఇదే మార్గంలో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా 5.5 కిలోమీటర్లు డబుల్ డెక్కర్‌కు ఆమోదం తెలపాలని రహదారులు, భవనాల శాఖ ఇటీవల కేంద్రాన్ని కోరింది. రెండో దానికే అనుమతి ఇవ్వాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కోరుతున్నారు. నాగ్‌పూర్ మాదిరిగా కింద రహదారి, పైన మెట్రో నిర్మించేందుకు ఆస్కారం ఉంది. తెరమీదకు డబుల్ డెక్కర్ రావడంతో ఈ రూట్‌నకు సంబంధించిన మెట్రో డీపీఆర్‌లో మార్పులు చేర్పులు చేయక తప్పదు.

**జాతీయ రహదారి ట్రాఫిక్‌తో సమస్యలు :** నేషనల్ హైవే 65 మార్గం రద్దీగా మారడం, ప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యలు పెరగడం కారణంగా ఈ మార్గాన్ని ఎన్‌హెచ్ విస్తరిస్తోంది. చౌటుప్పల్ నుంచి హయత్‌నగర్ వరకు ఇప్పటికే పలు వెహిక్యులర్ అండర్‌పాస్‌లను ఏర్పాటు చేసింది. వనస్థలిపురం వద్ద స్థానికులు అభ్యంతరం తెలపడంతో పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి.

**తప్పనున్న తిప్పలు :** అటు ఫ్లైఓవర్, ఇటు మెట్రో ఎవరికి వారు వేర్వేరుగా కాకుండా డబుల్ డెక్కర్ వేస్తే మేలని ఆర్ అండ్ బీ (రోడ్లు భవనాలు) శాఖ భావిస్తోంది. మెట్రో రైలుతో సంబంధం లేకుండా ఆర్ అండ్ బీనే డిజైన్లు రూపొందించింది. డబుల్ డెక్కర్‌తో మొదటి అంతస్తులో నేషనల్ హైవే మూడు లేన్లు, ఆపైన రెండు వరుసల్లో మెట్రో రైలు మార్గం వచ్చే విధంగా డిజైన్ చేశారు. దీనివల్ల కేంద్రం ఆమోదం లభిస్తే మెట్రో కోసం మరోసారి రోడ్డు విస్తరించే ఇబ్బందులు తప్పనున్నాయి. బేగంపేటలో మాదిరి భవనాల సమీపంలోంచి మెట్రో వెళ్లే తిప్పలు, వాటిలో నివసించే వారికి శబ్దాల గోల తప్పుతాయి. సర్వీస్ రోడ్డులో స్తంభాలు లేకుండా సాఫీగా ప్రయాణం సాగుతుందని స్థానికులు డబుల్ డెక్కర్‌ను స్వాగతిస్తున్నారు.

**రూ.941 కోట్లతో డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ :** హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీ ప్రాంతమైన ఎల్బీనగర్-హయత్‌నగర్ మధ్య రూ.941 కోట్లతో డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించనున్నట్లుగా రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కొద్దిరోజుల క్రితం ఓ సభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాలకు కీలకమైన రోడ్డు మార్గంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారంతో పాటు నగరంలో 70 కాలనీల్లో నివసిస్తున్న 12 లక్షల మంది ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తొలగిపోతాయని ఆయన వెల్లడించారు. మన్ననూర్ నుంచి శ్రీశైలం వరకు రూ.7,600 కోట్లతో ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తామని గతంలో పేర్కొన్నారు.మరోవైపు హ్యామ్ విధానంలో రూ.20,000 కోట్లతో తెలంగాణ రాష్ట్రంలో రహదారులకు మహర్దశ పట్టనుందని కొద్ది రోజుల క్రితం కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. కొత్త రోడ్ల నిర్మాణంపై అసెంబ్లీలో సభ్యులడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు సుమారు 5.50 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మిస్తామని చెప్పారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.741 కోట్లు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.200 కోట్ల భాగస్వామ్యం ఉంటుందన్నారు. ఈ ప్రతిపాదనలు గత నెల 17న పంపగా కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందని పేర్కొన్నారు. ఆర్నెళ్లలో టెండర్లు నిర్వహించి పనులు చేపట్టే అవకాశం ఉందన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI S HARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI . TELTEL/2021/81092 : PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com